నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
13 ఫిబ్రవరి
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి




- మార్చ్ 18 నుండి 30 వరకు పరీక్షలు
- 147. పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలు రాసేందుకు 31,291 విద్యార్థులు సిద్ధం
- 420 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు హాజరు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో మార్చి 18 వ తేది నుండి 30 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు , ఒకేషనల్ పరీక్షలను పకడ్భందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల

మిగతా 2లో..

# రూ. 84,850 విలువ గల పురుగు మందులు స్వాధీనం

**పొన్నూరులో మెడికల్ షాపులపై దాడులు**

**నాసిరక మందులు, కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు గుర్తింపు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు సోమవారం అంజలి సమాచారం మేరకు పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామం లోని M/s.శ్రీ మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ వారు వ్యవసాయ శాఖ వారి నుండి ఏ విధమైన అనుమతులు లేనటువంటి డీలర్ల నుండి యూనిరాన్ అను పురుగు మందును కొనుగోలు చేసి తక్కువ ధరకు అమ్ముచున్నారని

మిగతా 2లో..

# అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం**

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నగరంలో వాంతులు, విరోచనాలు తదితర అస్వస్థత లక్షణాలు వున్నవారిని గుర్తించి తక్షణమే వారికి  మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఇంటింటి సర్వే టీములు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ తెలిపారు.  సోమవారం రాత్రి కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ , జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి తో కలసి వైద్య ఆరోగ్య శాఖ , ఇంటింటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ నగరంలో కొద్ది రోజులుగా వాంతులు , విరోచనాలతో అస్వస్థతకు గురై ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు , జీజీహెచ్ కి చికిత్స కోసం ప్రజలు వస్తున్న నేపథ్యంలో అనారోగ్య లక్షణాలు వున్న వారిని గుర్తించడానికి , అనారోగ్యానికి గురి అవడానికి గల కారణాలను విశ్లేషించడానికి ఇంటింటి సర్వేని నిర్వహించడం జరుగుతున్నద న్నారు.  అస్వస్థత లక్షణాలు ప్రజలు ఎక్కువగా వున్న ప్రాంతాలైన శారదా కాలనీ , ఐపిడీ కాలనీ , లాంచెస్టర్ రోడ్డు లోని పీహెచ్సి




పరిధిలో ఇంటింటి  సర్వే నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ , సచివాలయ ఉద్యోగులతో 35 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు ప్రతి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించడంతో పాటు, అస్వస్తతగా వున్న వారిని గుర్తించి చికిత్స నిమిత్తం సమీప వైద్య శాలకు తరలించాలన్నారు.  ప్రస్తుతం అస్వస్థతకు కారణాలు తెలియకపోవడం వల్ల  త్రాగునీరు కూడా కారణం అయ్యే అవకాశం వున్నందున నగరపాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని మాత్రమే కాచి  చల్లర్చి తీసుకోవాలని తెలియజేయాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో

మిగతా 2లో..

# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధిలో కార్పొరేట్, ఇతర సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా క్రియాశీల భాగస్వామ్యం అందించాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో సీఎస్ఆర్‌పై కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో సిమెంట్, ఫార్మా, ఇంధన

మిగతా 2లో..




దర్శించండి.. **ఆహ్వానం** తరించండి

దేవాదాయ ధర్మాదాయ శాఖ - చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు

**శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానము**

మోపిదేవి, కృష్ణాజిల్లా, ఫోన్ నెం : 08671- 257240

శ్రీవల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి వారి వార్షిక బ్రహోత్సవములు అత్యంత వైభవముగా జరుపుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయినది. కావున యావన్మంది భక్తులు బ్రహోత్సవములలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించి శ్రీ స్వామి అనుగ్రహ పాత్రులు కాగోరుచున్నాము.

శ్రీ స్వామి కళ్యాణం ది.14.02.2024 బుధవారం
శ్రీ స్వామి వారి రథోత్సవం ది.15.02.2024 గురువారం

ఆహ్వానించువారు

అనువంశిక ధర్మకర్తలు
**చల్లపల్లి రాజవంశీలు**

**యన్.యస్.చక్రధరరావు**
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఏ.సీ)
వైదిక మరియు పరిపాలన సిబ్బంది.

# వెణుతురుమిల్లి, వేమవరంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ



గుడివాడ, మేజర్ న్యూస్: గుడ్లవల్లేరు మండలం వెణుతురుమిల్లి, వేమవరం గ్రామాల్లో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని, టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను వివరించారు. ఈ పర్యటనలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సాయన పుష్పవతి, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు కోసరాజు బాపయ్య చౌదరి, పార్టీ నాయకులు వల్లభనేని బాబురావు, జంగం మోహన్రావు, తూము పద్మజ, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జిల్లా నాయకులు పాలంకి సారథి,సందు పవన్, వేమవరం సర్పంచ్ మణ్యం పద్మావతి ,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొప్పినేని పిచ్చేశ్వరరావు, పాగోలు అనిల్ కుమార్, పామర్తి అంకినీయుడు, బేతాళ దేవా, పామర్తి సత్యనారాయణ, కాగిత హరిబాబు, చోడవరపు శ్రీనివాస్, పాగోలు సురేష్ బొజ్జా ప్రభాకర్, మరీదు నాగలక్ష్మి , జనసేన పార్టీ నాయకులు పోతుల గణేష్, అమజాల మురళీకృష్ణ నరసయ్య, బుడమ రాజు, చందన ఫణి కుమార్, చందన వెంకటరాజు, చందన శ్రీనివాస్, పవన్ కళ్యాణ్, బుల్లా కింగ్, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మకు మహాలక్ష్మీ అమ్మవారి సారే సమర్పణ

జగ్గయ్యపేట టౌన్ ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: పెనుగంచిప్రోలు నుండి రంగుల మహోత్సవానికి జగ్గయ్యపేటకు తరలివచ్చిన గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం నుండి అంగరంగ వైభవంగా సారెను సమర్పించారు. అమ్మవారి దేవాలయం ప్రాంగణంలోనే మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు తయారుచేసి ప్రత్యేకంగా అలంకరించిన బండి పై పసుపు కుంకుమ గాజులు పండ్లు సారెను ఏర్పాటు చేసి అమ్మవారి మహిళా భక్తుల కోలాటాల నడుమ గ్రామోత్సవం నిర్వహించి తిరుపతమ్మ అమ్మవారి వద్దకు చేరుకున్నారు. మహాలక్ష్మిఅమ్మవారి సారెను అర్చకులు



తిరుపతమ్మ అమ్మవారికి సమర్పించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వరరావు దంపతులు ప్రధాన కార్యదర్శి కొండూరు నాగేశ్వరరావు దంపతులు, నిర్వహణ కమిటీ చైర్మన్ సూరె రాము దంపతులు, అల్లి రవిచంద్ర దంపతులు, రంగా శీను దంప తులు, చౌట రమేష్ దంపతులు, రంగా శ్రీను దంపతులు, ముక్తేశ్వర రావు, నాగేశ్వరరావు దంపతులు నిర్వహణ కమిటీ సభ్యులు, అమ్మవారి మహిళా కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకర్లను అందజేసిన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



నందిగామ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : పట్టణంలో వాటర్ ట్యాంకులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , ఎంపీ కేశినేని నాని అందజేశారు.ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.22.50 లక్షల నిధులతో కొనుగోలు చేసిన 9 వాటర్ ట్యాంకర్లను నందిగామ మండలంలోని పలు గ్రామాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ గ్రామాలకు అభివృద్ధి విషయంలో ప్రజలకు మేలు చేసే విషయంలోపార్టీలను చూడలేదు.. పార్టీల కు అతీతంగా ప్రతి ఒక్కరికి మంచి జరిగేలా పనిచేస్తున్నాం.. వాటర్ పైప్ లైన్లు లేని ప్రాంతాలకు మంచినీరు సరఫరా చేసేందుకు ట్యాం కర్లు ఉపయోగపడుతున్నాయి. ఎంపీగా కేశినేని నాని విజయవాడ పార్లమెంటు పరిధిలో తన మార్కు అభివృద్ధి చేసి చూపించారు.. అటువంటి వ్యక్తితో కలిసి పని చేయడం సంతోషం గా ఉంది.. ఎంపీగా ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు అన్నారు.ఎంపీ కేసినేని నాని మాట్లాడుతూ నందిగామ నియోజ కవర్గంలో ఎమ్మెల్యే గా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పనితీరు అభినందనీయం,ఆయన ప్రతి ఆలోచన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే ఎప్పుడు మాట్లాడినా నియోజకవర్గానికి నిధుల మంజూరు అంశాల పైనే చర్చించేవారుఇటువంటి వ్యక్తులను ప్రజలు మళ్ళీ ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించాలి.ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు.. గతంలో చంద్రబాబు అవినీతి పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి.. దోపిడీదారులకు మేలు చేసేందుకే చంద్రబాబు అధికారం కోసం ఆరాటపడుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తిరిగి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం: అక్కినేని వనజ

నందిగామ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో దేశానికి ఎంతో కీలకంగా మారనున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు ఆదివారం రాత్రి మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఐ పార్టీ దిమ్మ వద్ద పార్టీపతాకాన్ని ఆవిష్కరించారు. అక్కడనుండి నాయకులు కార్యకర్తలు పార్టీ పతాకాల చేత బూని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముందుగా ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నజీర్,శర్మ, ఆలపించిన విప్లవ గేయాలు సబికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చుండూరి వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ జాతీయ సమితి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు దేశానికి ఎంతో కీలకంగా మారిన



ఉన్నాయని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలపై కక్షగట్టి పడగొడుతుందని అన్నారు. మోడీ తిరిగి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందని విమర్శించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం ఉందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దూనేపూడి శంకర్ మాట్లాడుతూ చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేవని మహిళలు విద్యార్థులు రైతులు కార్మికులు సమస్యలపై అతలాకుతలం అవుతున్నారని అన్నారు.జగన్, చంద్రబా బులు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టే యోచనలో ఉన్నారని అన్నారు. పాలకుల విధానాల వల్ల వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే పరిస్థితిలు దాపురించాయని విమర్శించారు. రైతులు కూలీలు కార్మికులు తదితర వర్గాలను ప్రధాని మోడీ దగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కట్టా చామంతి, సహాయ కార్యదర్శి, సహాయ కార్యదర్శి మన్నే హనుమంతరావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, పల్లె కంటి సురేష్, పల్లె కంటి సులేమాన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో రోడ్డు, డ్రైనులకు మహర్దశ



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: జగనన్న పాలనలో పల్లెలు పట్టణాలతో పోటీ పడుతున్నాయని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు.పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల గ్రామంలో కోటి రూపాయల తో ముచ్చింతల, తాళ్లూరు బీటీ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. అలాగే అనిగండ్లపాడు గ్రామం నందు 16 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, 13 లక్షల రూపాయల నిధులతో అనిగళ్ళ పాడు పంచాయతీ కార్యాలయం నుండి జగనన్న కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి సామినేని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యంగా వసతుల కల్పనలో పల్లెలు, పట్టణాలతో పోటీ పడుతున్నాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన రహదారులు ఇప్పటికే అభివృద్ధి చేశామని గత ప్రభుత్వం చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి చూపించామని అన్నారు. సంక్షేమం అందించే విషయంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి అందించామన్నారు. గత చంద్రబాబు నాయుడు పాలనకు జగనన్న పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. మంచి చేసే జగనన్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఉదయభాను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కిషోర్ బాబు



జి కొండూరు మేజర్ న్యూస్:బీ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం మైలవరంలో సోమవారం ఉదయం, పెద్దలు, ప్రవాస భారతీయులు డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ని, అయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసిన మైలవరం సిఐ కె . కిషోర్ బాబు , మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల రాంభూపాల్ రెడ్డి , శీలం నాగిరెడ్డి .విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ మైలవరంనికి మంచి పేరు తీసుకురావాలని సిఐ. కె. కిషోర్ బాబు కి, డాక్టర్ లక్కిరెడ్డి హానిమి రెడ్డి ,సూచించారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు



నందిగామ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సంధర్భంగా సోమవారం నాడు చందర్లపాడు రోడ్డులో నూతనముగా ప్రభుత్వం తీసుకొనివచ్చిన మోటార్ వాహన చట్టము సంస్కరణలు పైన వాహన డ్రైవరులకు, స్టూడెంట్స్ , మోటార్ వాహన ఇన్సూరెన్స్ రెప్రెసెంటేటివ్ లతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో యం.పద్మావతి మాట్లాడుతూ రోడ్డు పైన వాహనములు నడిపేటప్పుడు తప్పనిసరిగా వాహనముకు సంబంది%శీ%చిన అన్ని రికార్డులు ఫోర్స్ లో ఉంచుకొనవలెను అని, మైనర్ లు వాహనము నడిపినట్లు అయితే వారి తల్లి దండ్రులకు శిక్ష పడేలా మార్పులు చేశారని , వాహనము కొనుగోలు చేసేటప్పుడు ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశారని అలాగే వాహనము కు ఇన్సూరెన్స్ ఉన్నట్లుఐతే వాహనము దొంగిలించబడినప్పుడు వాహన యజమానికి ఆర్థిక సహాయము అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో యం.పద్మావతి మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం వి ఎన్ రాజు,పరిపాలన అధికారి బి ఎస్ కే ప్రభాకర లింగం, గౌసే డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**మొదటిపేజీ తరువాయి**

తదితర సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని.. ఈ సంస్థలు వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన రంగాల్లో సీఎస్ఆర్ ద్వారా వివిధ సేవలు అందించాయని.. మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఇదే స్ఫూర్తిని ముందు కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని.. ఔత్సాహిక యువతకు కొత్తగా పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.సాంబయ్య, సీపీవో వై.శ్రీలత, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ టి.రాజు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాసరావు, ఉప కార్మిక కమిషనర్ సీహెచ్ ఆశారాణి తదితరులతో పాటు అల్ట్రాటెక్, కేసీపీ, హేమాద్రి సిమెంట్స్ లిమిటెడ్, రామ్‌కో ఇండస్ట్రీస్, బీపీసీఎల్, ఇండియన్ ఆయిల్, హెచ్‌పిఎల్, సహ్యాద్రి ఇండస్ట్రీస్ తదితర సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

## అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటిపేజీ తరువాయి**

భాగంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూడా అందించాలని , కొద్దిపాటి అస్వస్థత లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాల్లో చికిత్స తీసుకోవాలని తెలియచెప్పాలన్నారు. ఇంటింటి సర్వేకి సంబంధించి బృందాలు సేకరించిన పూర్తి వివరాలను నిర్దేశిత ఫార్మాట్ లో పర్యవేక్షణ అధికారులకు అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సర్వే బృందాలు నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో రెండు రోజులుగా వాంతులు , విరోచనాలతో ప్రజలు అస్వస్థతకు గురి అవుతున్నారని , వాటికి సంబంధించిన కారణాలను పూర్తి స్థాయిలో తెలుసుకునేందుకే సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటి సర్వేని చేపట్టడం జరుగుతున్నదన్నారు. దీని కోసం నియమించిన 35 బృందాలు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి వివరాలను సేకరించాలని , అస్వస్థతకు గురి కాకుండా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కూడా కల్పించాలన్నారు. ఇంటింటి సర్వేలో అస్వస్థతకు గురైన వారు సహాయం పొందేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ వివరాలను , ప్రత్యేక మెడికల్ క్యాంపు వివరాలను , యూపీహెచ్ సి వివరాలను వారికి తెలియజేయాలన్నారు. సమావేశంలో డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య , వైద్యాధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర: పురందేశ్వరి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ఏపీ భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ పనితీరులో లోపాలను ప్రస్తావించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. విజయవాడ భాజపా కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. సీఎం వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర ఉందని.. వచ్చే ఎన్నికల్లోనూ దొంగ ఓట్లతో లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. వైకాపా తమ అభ్యర్థులతోపాటు ఓటర్లను కూడా ఒక చోటు నుంచి మరొక చోటుకు బదిలీ చేస్తోందని ఆరోపించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వీటిని నిలువరించాలని కోరారు. ఈనెల 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన, నాయకత్వం పట్ల ఆకర్షితులై ఆరు జిల్లాల్లో పారిశ్రామికవేత్తలు, ఇతర పార్టీల నాయకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు. ప్రకాశం, చిత్తూరు జిల్లాల నుంచి ఏలూరు రామచంద్రారెడ్డి, కావూరి వాసు, ఐనాబత్తిన సుబ్బారావు, ఖాదర్ వలీసబ్బీ, రామచంద్రారెడ్డి తదితరులకు పురందేశ్వరి భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రూ. 84,850 విలువ గల పురుగు మందులు స్వాధీనం





**మొదటిపేజీ తరువాయి**

రాబడిన విశ్వసనీయమైన సమాచారముతో దాడులు నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశముల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో కలసి, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామం లోని M/s.శ్రీ మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ నందు తనిఖీ చేసి రూ.84,850/- విలువ కలిగిన "21 లీటర్ల యూనిరాన్" అను పురుగు మందును స్వాధీన పరుచుకున్నారు. గుంటూరు 4 వ అదనపు మేజిస్ట్రేట్ కోర్ట్ నందు 6 ఏ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అలానే స్థానిక వ్యవసాయ అధికారి ద్వారా స్వాధీనం చేసుకున్న పురుగు మందు నమూనాలను నాణ్యతా ప్రమాణాలను పరీక్షించుటకు పురుగుమందుల ప్రయోగశాలకు పంపించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ కె.రమణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, స్థానిక రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారిణి పి.సంధ్యా రాణి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**పొన్నూరులో మెడికల్ షాప్ లపై విజిలెన్స్ దాడులు**

విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారు లు సోమవారం "పొన్నూరు లోని మెడికల్ షాపులలో బిల్లులు లేకుండా, ఫార్మాసిస్ట్ లేకుండా నాణ్యత లేని నాసిరకం మరియు కాలం చెల్లిన మందులు అమ్ముచున్నారని"తెలిసి దాడులు నిర్వహించారు. దీనిపై అధికారులకు ముందస్తు సమాచారం అందింది. విశ్వసనీయమైన సమాచారముతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు టీములుగా ఏర్పడి స్థానిక డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తో కలసి పొన్నూరు లోని వివిధ ప్రాంతాల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్ లోని 3 మెడికల్ షాపులలో పలు లోపాలను గుర్తించారు. స్థానికంగా ఉన్న బాబు మెడికల్ & జనరల్ స్టోర్ నందు కొనుగోలు బిల్లులు క్రమ పద్ధతి లో లేవు., అమ్మకపు బిల్లులు వ్రాయకుండా మెడిసిన్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు. భవానీ మెడికల్ స్టోర్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షను లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నట్లు కనుగొన్నారు. కొనుగోలు బిల్లులు క్రమ పద్ధతిలో లేకుండా, అమ్మకపు బిల్లులు వ్రాయకుండా మెడిసిన్స్ విక్రయిస్తున్నారు.. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు. లికాలం చెల్లిన మెడిసిన్ ను ప్రస్తుత స్టాక్ తో కలిపి అమ్ముచున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు సాయి మెడికల్ & జనరల్ స్టోర్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షను లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నట్లు కనుగొన్నారు. కొనుగోలు బిల్లులు క్రమ పద్ధతిలో లేకుండా, అమ్మకపు బిల్లులు వ్రాయకుండా మెడిసిన్స్ విక్రయించుచున్నారు. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు. భవానీ మెడికల్ స్టోర్, సాయి మెడికల్ & జనరల్ స్టోర్ లనుండి శాంపిల్స్ సేకరించి డ్రగ్ కంట్రోల్ లాబొరేటరీ, విజయవాడ కు పంపించారు.. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక డ్రగ్ ఇన్స్పెక్టర్ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి , డిఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ స్వాతి , ఆర్డీఓ శ్రీకర్ లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 420 ప్రభుత్వ , ప్రైవేట్ స్కూల్స్ నుండి 31,291 మంది విద్యార్థులు 147 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఓఎస్ఎస్సి అండ్ ఒకేషనల్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 147 మంది చీఫ్ సూపరింటెండెంట్లు , 147 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ , 1642 మంది ఇన్విజిలేటర్స్ ని నియమించినట్లు తెలిపారు. అలాగే స్టాల్ గర్ల్స్ హై స్కూల్ లో స్ట్రాంగ్ రూమును, 25 స్టోరేజ్ పాయింట్లను , 4 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను నియమించడం జరుగుతుందన్నారు. పరీక్ష జరిగే రోజు పరీక్షా సమయానికి అర్ధ గంట ముందు సంబంధిత మెటీరియల్ ను స్టోరేజ్ పాయింట్స్ నుండి తీసుకొని పరీక్ష నిర్వహణ కేంద్రానికి సురక్షితంగా చేరుకోవలసి ఉంటుందని పరీక్ష నిర్వహణ అధికారులకు సూచించారు. పరీక్ష అనంతరం జవాబు పత్రాలు పరీక్షా కేంద్రం నుండి పోస్ట్ ఆఫీసు కు తరలించే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని, ఇందుకు డిపార్ట్మెంటల్ అధికారులు సహాయం అందించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ షాపులను పరీక్షల సమయంలో మూసివేయించాలని, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీస్ శాఖాధికారులకు సూచించారు. తరగతి గదుల్లో పరీక్షలు వ్రాయుటకు అనువైన బెంచ్‌లు ఏర్పాటు చేయాలని డిఈఓ కు సూచించడం జరి గింది. వేసవి దృష్ట్యా త్రాగునీరు అందుబాటులో వుంచాలని మున్సిపల్ శాఖాధికా రులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ నిర్వహణ, పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లను వైద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరం లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి పరీక్షలు సజావుగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ (ఏసిజిఇ) కె.వెంకట రెడ్డి , అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శివనాగేశ్వర రావు సిబ్బంది పాల్గొన్నారు.

## శారదా కాలనీలో పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పట్టణంలోని శారదా కాలనీ లో వాంతులు, విరోచనాలతో కొంత మంది జీజీ హెచ్ లో చేరిన పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని సదరు శారదా కాలనీ లోని వాటర్ ట్యాప్ ల పరిస్థితి , శానిటేషన్ పరిస్థితులను సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి తో కలసి పరిశీలించారు. స్థానికులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి సర్వేకు నియమించిన టీములు వారి ఇంటి వద్దకు వచ్చి వివరాలు సేకరించారా లేదా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శారదా కాలనీ 9 వ లైన్ లో డ్రైనేజ్ , రోడ్ల పరిస్థితులను పరిశీలించారు. అనంతరం 22 వ లైన్ లో వున్న డా.వైయస్సార్ పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో షిఫ్ట్ ల వారీగా డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. స్వల్ప వాంతులు , విరోచనాలతో హెల్త్ సెంటర్ లో అడ్మిట్ అయి వున్న ఇద్దరు పేషెంట్లతో విరోచనాలకు కారణాలు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. రెండు , మూడు దఫాలు మాత్రమే విరోచనాలు కావడం వల్ల ఆసుపత్రిలో చేరడం జరిగిందని , ప్రస్తుతం విరోచనాలు కలగడం లేదని వారు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. పూర్తిగా ఆరోగ్యం కుదుటపడే వరకు ఆసుపత్రిలో వుండి వైద్య చికిత్స పొంది పూర్తి ఆరోగ్యంతో డాక్టరు గారి అనుమతితో డిశ్చార్ కావాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించడం జరిగింది. కాలనీ వాసులకు వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటిని అందించేందుకు , అలాగే ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి అయ్యే విధంగా పర్యవేక్షించాలని జీయంసీ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ సూచించారు.

## బాల్యవివాహాల చట్టాలపై అవగాహన సదస్సు




నందిగామ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: పట్టణంలోని డాన్ బోస్కో స్కూల్ బాలికల పాఠశాలలో సోమవారం నందిగామ డివిజన్ స్థాయిలో మహిళా పోలీసులకు బాల్యవివాహాల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సిడిపిఓ భాగ్య రేణుక అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులోరాష్ట్ర బాలల హక్కు కమిషనర్ సభ్యుడు రాజేంద్ర, జిల్లా చైల్డ్ ప్రొవిషన్ ఆఫీసర్ జాన్సన్, క్రాప్ ఎన్జీవో రిప్రజెంటేటివ్ ఫ్రాన్సిస్లు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయటం నేరమని, వాటి వల్ల వచ్చే అనర్ధాల గురించి బాల్యవివాహా నిరోధక చట్టాలపై మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. సదస్సులో ఎంపీడీవో వి విశ్వనాథ్, నందిగామ చిల్లకల్లు అసిస్టెంట్ సిడిపిఓలు కృష్ణకుమారి నాగమణి, సూపర్వైజర్లు వెంకట్రావమ్మ, కరుణ, మాధవి నందిగామ డివిజన్ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పర్వతనేని జగన్మోహనరావు 19వ వర్ధంతి



గుడివాడ, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ స్టేడియం నిర్మాణంలో పర్వతనేని జగన్మోహనరావు కృషి ఎనలేనిదని కమిటీ అధ్యక్ష, కార్యదర్శి పిన్నమనేని సాంబశివరావు పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో పర్వతనేని జగన్మోహనరావు 19వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పర్వతనేని ఆనంద్, తిరుపతయ్య, శేషగిరిరావు, రఘుబాబు, స్టేడియం మేనేజర్, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొడాలి నానికి సమస్యల వెల్లువ



గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నానిని గుడివాడ రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో కలిసి ప్రజలు సమస్యల్ని విన్నవించారు. ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులకు ఫోన్చేసి పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

## గన్నవరంలో రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ




గన్నవరం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : గన్నవరంలో ఏపీఎస్ఆర్టీసీ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులపై అవగాహన ర్యాలీ కొనసాగించారు. డిపో మేనేజర్ పి.శివాజీ మాట్లాడుతూ.. సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటివి వద్దన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

## సంక్షేమ రథసారధిని మరల గెలిపించండి - ఉప్పాల రాము



కృత్తివెన్ను, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్... ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసీపీ పెడన ఇంచార్జ్, ఉప్పాల రాము,కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిన్న గొల్లపాలెం మరియు పడతడిక సచివాలయాల పరిధిలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ జగనన్న అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రెండవసారి ముఖ్యమంత్రిగా జగనన్నను పెడన శాసనసభ్యునిగా ఉప్పాల రామును ఆదరించాలని కోరారు. ప్రతి ఇంటికి మేలు జరిగే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముని పటికంటే అత్యధికమైన ఎమ్మెల్యేలను అందించాలన్నారు. ప్రతి పేదవాడికి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కలిగడ్డ బాపూజీ, సర్పంచులు పెను మాల సునీల్, మందపాటి ప్రదీప్, కొల్లాటి రాజు, దేవస్థాన చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, రైతు భరోసా మండల చైర్మన్ నల్లగంగుల సాల్మన్ రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం నాయకులు ఈదా జాన్ కిషోర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముంద్రు నవీన్, బోల్ల సూరిబాబు,మైల వీర్రాజు, రమేష్, కొప్పాడ సురేష్, ఏడుకొండలు, యాళ్ళా దాసు, వెంకట రత్నం, పెద్దసింగు దావీదు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ముట్టడిస్తాం



గుడివాడ, మేజర్ న్యూస్: ఆర్టీసీ కాలనీలో 2నెలలుగా తాగునీటికి సమస్యలు తలెత్తినా అధికారులు కన్నెత్తి కూడా చూడటంలేదని, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నేత లింగం ప్రసాద్ హెచ్చరించారు. నీటి సమస్యపై కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ అసిస్టెంట్ కమి షనర్కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఫ్లైఓవర్ నిర్మాణాని కి రహదారికి ఇరువైపులా 2నెలల క్రితం పైపులైన్లు తొలగించడం జరిగిందన్నారు. పనుల ప్రారం భానికి ముందే నీటికీ వేరుగా కనెక్షన్లు ఇస్తామని కాంట్రాక్టర్ చెప్పినా అలాంటి చర్యలు తీసుకో కుండా, పనులు చేపట్టారన్నారు. ఈ విషయమై డీఈఈ, ఏఈల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకో లేదన్నారు. నీటి సమస్య తీవ్రమై ఫ్లైఓవర్ పనులు నిలిపేందుకు కూడా కాలనీవాసులు సిద్ధమయ్యా రని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గోపి, సుబ్బారావు, బ్రహ్మాజీ, రాజా, శ్రీధర్, గంగాధర్, రవిబాబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలకు శ్రీకారం - జ్యోత్స్న దుర్గాప్రసాద్



జి కొండూరు మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామ జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారుల జీవితాల్లో వెలుగులు నింపిన పాలడుగు దంపతులుజగనన్న కాలనీ ఇళ్ల పట్టాలు పొంది అభివృద్ధి లేక దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కలలకు శ్రీకారం చుట్టిన ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ గుంటుపల్లి గ్రామ పేదల ప్రజల ఇళ్ల స్థలాల అభివృద్ధి కోసం ప్రభుత్వంతో సైతం పాలడుగు దంపతులు ఒక్క యుద్ధమే చేశారు.ఎన్నో రకాల ఆటంకాలను ఎన్నో రకాల అవరోధాలను ఎదుర్కొన్నప్పటికీ వారిని నమ్ముకున్న గుంటుపల్లి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం వారి ముఖాల్లో చిరునవ్వులు చూడాలని ముఖ్య ఉద్దేశంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఇళ్ల స్థలాల అభివృద్ధి సమస్య కోసం పూర్తి స్థాయి పరిష్కారం చేశారు.స్వయంగా పాలడుగు దుర్గాప్రసాద్ గారు బాధ్యత తీసుకుని దగ్గరుండి ఈ లేఅవుట్ ను అభివృద్ధి చేయించారు.మెరక పనులు పూర్తవడంతో సోమవారం నాడు లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ప్రభుత్వం వారు ప్రజలకు కేటాయించిన స్థలాలను గుంటుపల్లి గ్రామ పంచాయతీ కార్య దర్శి మునీశ్వరరావు తో కలిసి దగ్గర ఉండి ప్రజలకు చూపించారు రాజకీయ నాయకుడిగా కాదు ఇచ్చిన మాట కోసం పేదల మనిషిగా ప్రజలకు ఎంతో కొంత న్యాయం చేయాలని దృక్పథంతో ప్రజల పక్షాన ఉంటూ రాజకీయాలు చేస్తున్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు దంపతులకు గుంటు పల్లి గ్రామ ఇళ్ల స్థలాల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసి వారు బ్రతికినంత కాలం పాలడుగు దంపతులను గుండెల్లో పెట్టుకుంటామని చూసుకుంటామంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో పాటల పోటీలు



గుడివాడ, మేజర్ న్యూస్: ఘంటసాల వెంకటేశ్వ రరావు 50వ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పాటల పోటీలను నిర్వహించి, బహుమతులు అందజేసారు. కళాకారుల సమాఖ్య గౌరవ అధ్యక్షులు బి. రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ సంగీత విభావరి నిర్వహించారు. గుడివాడ, విజయవాడ, గుంటూరు, తదితర ప్రాంతాల నుంచి సింగర్లు హాజరయ్యారు. పసందైన పాటలు పాడి శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశారు. అనంతరం బహుమతులతో పాటు, పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సమాఖ్య అధ్యక్షులు సత్యన్నారాయణ, శ్యామ్, సత్యం, రాధాకృష్ణ, సాంబశివరావు, మల్లిక్, ప్రకాష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికులు వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కు కట్టుబడి పని చేయాలి



మంగళగిరి, మేజర్ న్యూస్: జనసైనికులు వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కు కట్టుబడి పని చేయాలని మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ జనసేన కార్యాలయంలో చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అటహా సంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడు తూ రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వమే. అందరూ సంసిద్ధమై పవన్ బాటలో ముందుకు నడవాలి అన్నారు. మంగళగిరి నియోజకవ ర్గంలో కష్టపడి పని చేసేవారికి భవిష్యత్ లో పవర్ తో పాటు నామినేటేడ్ పదవులు వస్తాయి.. దానికి నాది భరోసా అన్నారు. 2019 ఎన్నికలలో సిపిఐ కి జనసేన మద్దతు ఇస్తే సుమారు 10 వేల ఓట్లు వచ్చాయి. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన అభ్యర్ధిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచి కుటుంబాని పవన్ కళ్యాణ్ నాకు అందించారని, వారికి అండగా ఉంటానని చిల్లపల్లి అన్నారు. జనసేనకు బలం ఏమి ఆశించకుండా పని చేసేవారు ఉండటమే అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు చిల్లపల్లి శ్రీనివాసరావు తో భారీ కేక్ ను కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసరావు ను పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అమరా సుబ్బారావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, మునగపాటి మారుతిరావు, తిరుమలశెట్టి కొండలరావు, బడే కొమలి, రావి రామ, పర్వతం మధు, కైరుల్లా, సుభానీ, వాసా శ్రీను, సామల నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆలపాటి రూ.50 వేలు ఆర్థికసాయం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు ముస్లిం కాలనీలో షాట్ సర్క్యూట్ వలన అగ్నిప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమైన బాధితులు షేక్ మబ్బుల్, షేక్ ఇబ్రహీంలను మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమ వారం పరామర్శించి రూ. 50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ప్రమాద విషయాలను అడిగితెలుసు కున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు దూళ్ల నాని, ఉన్నం జానుబాబు, తాళ్లూరు శ్రీను, తాళ్లూరు బుజ్జి, కొం డలు, శివన్నారా యణ, పంది నారా యణ, పఠాన్ కరిముల్లా,షేక్ జిలాని, ఆరంబాక నాగేశ్వర రావు, గాజులవర్తి కోటేశ్వరి, సుద్దపల్లి రవీంద్ర, సుద్దపల్లి కిరణ్, జనసేన పార్టీ నాయకులు గుంటూరు కృష్ణ మోహన్ ఉన్నారు.

# అన్నా క్యాంటీన్ వద్ద 21వ రోజు ప్రజలకు ఉచిత భోజనం



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాల లోని రైలు పేటలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కొనసాగుతుంది. దీనిలో భాగంగా సోమవారం 21వ రోజుకు చేరడంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాయకులు ఉయ్యూరు శ్రీనివాసరావు సహకారంతో అన్నా క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు భోజన సౌకర్యాన్ని కల్పించారు .ప్రతిరోజు నిరుపేదలు పాల్గొని భోజనాన్ని ఆరగిస్తున్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, నక్కా చిరంజీవి, హర్ష గద్దె శ్రీని. వాస్ ఎం ముల్లపూడి ప్రసాద్ నరేంద్ర ,నిమ్మగడ్డ నాని కోటేశ్వరరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమద్భాగవతము ఆధ్యాత్మిక ప్రవచనం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సోమవారం శ్రీమద్భాగవతములోని పరశురాముని చరిత్ర పై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక వేత్త మల్లాది కైలాసనాథ్ ప్రవచనం చేస్తూ భగవంతుని అవతార లీలాగాథా వైభవములను తెలియచేయునది భాగవతమన్నారు. పరశు రాముడు ప్రజలను పీడించే దుష్టరాక్షసులను తుదముట్టించినాడని తెలిపారు. వేయి చేతులు కలిగిన కార్తవీర్యార్జునుని సంహరించినవారు పరశురాముడే అన్నారు, గర్వము, అహంకారము మన పతనమునకు దారితీస్తాయని భగవత్ భక్తులకు సవివరంగా తెలియజేశారు.

# ఘనంగా లూర్దు మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు లో స్థానిక బొంగరాల బీ డు వసంత రాయపురం నందు లుర్దు మాత దేవాలయంలోలుర్ధా మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివ్య పూజ బలి కార్యక్రమానికి రె “”ఫాదర్.బి. జయరాజు దివ్య బలిపూజను ప్రారంభించారు. ఈ సందర్భంగా మరియమాత ఫ్రాన్స్ నగరంలో మానవాలి కి దర్శనమిచ్చి ఎన్నో అద్భుతాలు చేశారని, ఆమె స్త్రీలందరిలో ధన్యురాలని ప్రతి ఒక్క స్త్రీ ఆమెకు ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని, ఆమె యొక్క దీవెనలు అందరూ పొంది బాగా ఉండాలని ప్రత్యేక దివ్య భలి పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పుణ్యక్షేత్ర విచారణ గురువులు రేపూడి రాయప్ప, సహాయక గురువులు కస్తాల జాహ్నస్,గురువులు,కన్నె స్త్రీలు, సంఘ పెద్దలు తదితర భక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్ , కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వర ప్రసాదరావు ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావుతో కలిసి సోమవారం మధ్యాహ్నం కార్యాలయం నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినారు. మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై ప్రముఖంగా చర్చించారు. శ్రీ స్వామివారికి జరుగు సేవలు, కళ్యాణము, రథోత్సవము, తెప్పోత్సవము తదితర అంశాలపై ఆలయ అర్చక స్వాములకు తగు సూచనలు చేసినారు. ఈ సమావేశంలో పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, ఆలయ స్థానాచార్యులు, ఆలయ ప్రధాన అర్చక స్వామి, ఉప ప్రధాన అర్చక స్వాములు, అర్చకులు, వేద పండితులు, చండీ పారాయణదారు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెదకాకాని గ్రామ మాజీ సర్పంచ్ భార్య మృతి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండలం పెదకాకాని గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ ఆలపాటి రామస్వామి భార్య మండలం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ మేనత్త ఆలపాటి హైమావతి (73) ఆదివారం మృతి చెందారు ఆమె పార్థివ దేహాన్ని సోమవారం పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సందర్శించి ఘన నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు కార్యక్రమంలో మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కవి ప్రజ్ఞాచారికి సత్కారం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: విజయవాడ ఠాగూర్ గ్రంధాలయ ఆడిటోరియం నందు నవమల్లెతీగ,నవ భారత నిర్మాణ సంఘం,గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్, స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సంస్థలు సంయుక్తంగా భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా పుణ్య భూమి నాదేశం నమో నమామి అంశంతో సోమవారం శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. కవిసమ్మెళనానికి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి హాజరై పుణ్య భూమి నాదేశం శీర్షిక పేరిట పద్య పఠనం చేశారు. కవి సమ్మేళనం నిర్వాహకుల సూచనల మేరకు ప్రజ్ఞాచారితన పద్యాలలో దేశ ఔన్నత్యము, దేశభక్తి, పర్యా వరణము ప్రపంచశాంతి తెలుగు భాషాభిమానము ప్రజలలో పెంపొందేవిధంగా ఆయా అంశాలను పొందుపరచి పద్య రచన చేసారు.న్యాయ నిర్ణేతల ప్రశంసలతో సాహితి సంస్థల వ్యవస్థాపకులైన కలిమిశ్రీ ,గాంధీ నటరాజన్ వంటి ప్రముఖులు పూర్ణ ప్రజ్ఞాచారి రచనను అభినందించి జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## ఎస్ బి డిఎస్పిగా పోతురాజు బాధ్యతలు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పోతురాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తుళ్లూరు డిఎస్పీగా పనిచేస్తున్న పోతురాజు ఎన్నికల బదిలీల్లో భాగంగా గుంటూరు ఎస్ బి కి బదిలీ అయ్యారు. అనంతరం జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

## 14న రత్నాకర్ దర్శకత్వంలో నూతన చిత్రం ప్రారంభోత్సవం

తెనాలి,మేజర్ న్యూస్: స్థానిక గాంధీ ఇర్విన్ పార్కుల్లో ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు రత్నాకర్ కనపర్తి దర్శకత్వంలో తొలి చలన చిత్ర ప్రారంభోత్సవం జరుగుతుందని చిత్ర నిర్మాతలు సి.అనిల్, సాదు సుస్మిత, కన్నెగంటి రవిలు సోమవారం ప్రకటనలో తెలిపారు. చైల్డ్ సూపర్ స్టార్ లిటిల్ బాను, మాస్టర్ పుస్కర్, బాలీ వుడ్ నటుడు చాంద్ తదితరులు చిత్రంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో అతిథులుగా స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్,చైర్ పర్సన్ టి. రాధిక తదితరులు పాల్గొంటారని తెలిపారు. తెనాలి, పరిసర ప్రాంత కళాకారులు, సినీ అభిమానులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## గ్రాండ్ రాఫెల్ లక్కీడ్రా స్కీం పై చర్య తీసుకోవాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రారాష్ట ప్రజా హక్కులు పరిరక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. లక్ష్మి నారాయణ సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టం లో చాలా మంది ఈజీ మని కి అలాటుపడిపోయి ప్రజలను మోసాం చేసేందుకు అనేక రకాల మాయ మాటలు చెబుతున్నారన్నారు. . అందులో భాగంగా కొందరు కొత్తగా థ (గ్రాండ్ రాఫెల్ ) లక్కీ డ్రా పేరుతో అనేకమంది అనేక ఆఫర్స్ పెట్టి పంపిలెట్స్, బ్యానర్స్, పోస్టర్స్, తో కిలో బంగారం ఇస్తాం అని అందరిని వలలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దీనిపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలను మోసం చేసి కోట్లు కోళ్లకొట్టెందుకు ప్రయత్నం చేస్తున్నారు అని దయచేసి ఎవరూ ఇలాంటి మోసగాళ్ల మాయలో పడవద్దని ఆయన సూచించారు. ఇటు వంటి బూటకపు యాప్ లను వెంటనే తొలిగించాలి హై కోర్ట్ ద్వారా పిటిషన్ వేసినట్టు తెలిపారు అంతే కాకా దీని మీద చర్యలు తీసుకొని ప్రజలను వెంటనే కాపాడాలని కోరారు. దీనిని వెంటనే నిలిపివేయాలని సూచించారు. రాష్టం లో ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్పీ కార్యాలయము నందు ప్రజా హక్కులు పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి: ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు తగిన ప్రాధాన్యం ఇచ్చి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన ఫిర్యాదుల కార్యక్రమం జరిగింది. ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు. బాధితుల తెలిపిన వివరాలను ఓర్పుతో విన్నారు. కార్యక్రమంలో సెబ్ అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, దిశ డి.ఎస్.పి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారంతో ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు సోమవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 46వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేద మహిళలందరికీ స్త్రీ శక్తి ద్వారా కుట్టుమిషన్లు అందజేస్తున్నారని అన్నారు. మహిళ అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ మేలును మరువకుండా వచ్చే ఎన్నికల లో భారీ మేజార్టీతో గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. మాయ హామీలు ఇచ్చి జగన్ మహిళలను అన్ని రకాలుగా మోసం చేశారని విమర్శించారు. జగన్‌రెడ్డి పాలనలో 50 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఆసరా ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలను అన్ని రకాలుగా వంచించి వారి మాంగల్యాలు తెంచిన ఘనత జగన్‌కే సొంతమని ఎద్దేవా చేశారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి నాసిరకం మద్యం అమ్ముతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే జగన్‌రెడ్డి దాన్ని రూ.3 లక్షలకు కుదించి మోసం చేశారన్నారు. టీడీపీ అధికారం లోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని పేదలందరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మాజీ జడ్పీటీసీ దండమూడి శైలజ, కాటాబత్తుని నిర్మల, మన్యంపల్లి కళ్యాణి, కొమ్మా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సహకారంతో నీ టి శాంపిల్స్ సేకరణ



గుంటూరు, మేజర్ న్యూస్ : వాలంటీర్ల సహకారంతో ఎమినిటి సెక్రటరీలు డోర్ టు డోర్ వాటర్ శాంపిల్స్ సేకరించాలని ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్ శారదా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ నందు చికిత్స పొందుచున్న వారిని పరామర్శించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ఎమినిటి కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి వాలంటీర్ల సహకారంతో త్రాగునీటి శాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటిని గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపడతారన్నా రు. ఇంజనీరింగ్ అధికారులు త్రాగునీరు సరఫరా చేయు రిజర్వాయర్లను శుభ్రం చేయుటకు చర్యలు తీసుకోవాలని, శారద కాలని ప్రాంతంలో త్రాగు నీటి పైపులైన్లకు లీకులు ఏమైనా ఏర్పడ్డాయామో తనిఖీ చేయాలని అధికా రులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు మరియు వాలంటీర్లు శారద కాలనీలోని 1వ లైన్ నుండి 32వ లైన్ వరకు వారి పరిధిలోని అన్ని గృహాలకు వెళ్ళి ప్రతి గృహం నుండి త్రాగునీటి శాంపిల్స్ సేకరించాలని, శాంపిల్స్ సేకరణకు ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. గృహాలకు త్రాగునీరు సరఫరా చేయు పైపులైన్లు డ్రైన్లలో ఉంటే వెంటనే వాటిని షిఫ్ట్ చేయాలని ఆదేశించారు. నగర ప్రజలు త్రాగునీటిని తప్పకుండా కాచి చల్లార్చిన తర్వాత మాత్రమే త్రాగాలని, ప్రజలకు చిన్నపాటి అనారోగ్యం ఏర్పడిన వెంటనే తమ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు డాక్టర్ ను సంప్రదించి సరైన వైద్యం పొందాలని తెలియచేశారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో డ్యూటీ డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా, డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, కార్పొరేటర్ ధూపాటి వంశీబాబు, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ ఆషా, యస్.ఈ సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ లు, ఎంహెచ్ఓ మధుసూదన్, యస్.యస్ లు, సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు, వైద్యాధికారులు,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసేందుకే ఎన్నికల ముందు డిఎస్సి నోటిఫికేషన్ - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నాలుగునేరల్లుగా డిఎస్సి ఇవ్వని జగన్ రెడ్డి, ఇప్పుడు ఎన్నికల ముందు డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వడం కేవలం నిరుద్యోగులను మోసం చేసేందుకే అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆరోపించారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ... జగన్ రెడ్డి ఎన్నికలల్లో "ఏటా జాబు క్యాలెండర్ హామి మరచి" లక్షలాది మంది యువతను మోసం చేశాడని ఆరోపించారు.డీఎస్సీ, టెట్ అభ్యర్థుల అర్హత వయస్సు 47 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఫిబ్రవరి 08 తేదిన టెట్,డిఎస్సి నోటిఫికేషన్ విడుదుల చేసారు అనీ ,టెట్ పరీక్ష ఫిబ్రవరి 27 -మార్చి 09 మధ్య మరియు డిఎస్సి పరీక్ష మార్చి 15-30 గా ఉండే విధంగా నోటిఫికేషన్ విడుదుల చేసిందని దీని వలన రెండింటికి కలిపి 35 రోజుల సమయం మాత్రమే ఉందని ఉద్యోగార్ధులకు ఇది చాల తక్కువ సమయం అన్నారు.దీనివలన యువత తీవ్ర వొత్తిడికి లోనవుతున్నారు అని అన్నారు. టెట్, డియస్సి పరిక్షలకు మధ్య సమయం తక్కువే ఉండడం వలన నిరుద్యోగులు రెండు పరిక్షలకు సన్నద్ధం అవ్వడం అనేది కష్టమైన పని అన్నారు.గత ప్రభుత్వాలు టెట్ పరిక్షల ఫలితాలు వచ్చిన తరువాత డిఎస్సి పరీక్ష 90 రోజులు అనగా మొత్తం 150 రోజులు సమయం ఇచ్చి యువత పరిక్షలకు సన్నద్ధం అవ్వడానికి అవకాసం ఇచ్చేవారు అనీ అంతేకాకుండా టెట్,డియస్సి పరిక్షలకు ఒకటే సిలబస్ ఉండేది కానీ ప్రస్తుత ప్రభుత్వం 3 వేర్వేరు సిలబస్ లను ఇచ్చిందని అన్నారు. కనీసం రెండు పరిక్షలకు మధ్య 120 రోజులు సమయం ఇవ్వాలని కోరారు. అంతేకా కుండా గతంలో అసెంబ్లీ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్రం మొత్తం మీద 18520 టీచర్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వమే తెలిపింది అని,కానీ వైకాపా ప్రభుత్వం మాత్రం నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చెల్లె విధంగా కేవలం 40 శాతం మాత్రమే భర్తీకి నోటిఫికేషన్ విడుదుల చేయడం దారుణం.అనీ అన్నారు.వెంటనే పూర్తి ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల చేయాలనీ కోరారు.అంతేకాకుండా గత నాలుగున్నారేల్లు గా ప్రభుత్వం ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ విడుదుల చేయకపోవడంతో చాలా మంది నిరుద్యోగ యువత వయోపరిమితి పెరిగిపోయిందని దీనితో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని లేఖలో పేర్కొన్నారు. వెంటనే టెట్,డి యస్సి పరిక్షల వయోపరిమితిని 42 నుండి 47 ఏళ్లకు పెంచాలని కోరారు.

# స్పందన లో ఐకాన్ అమల్ దాస్ జన్మదినోత్సవం




గన్నవరం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : గన్నవరం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో సోమవారం ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడెమీ, కృష్ణా జిల్లా ఉమ్మడి జిల్లాల మాల మహానాడు అధ్యక్షులు వీరబత్తిన అమల్ దాస్ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమల్ దాస్ మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రం లో జన్మదినోత్సవం జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. స్పందన లో దివ్యాంగులకు చేస్తున్న సేవలు అద్భుతమని, ఈ ఆధునిక ప్రపంచంలో ఎవరికివారు కాలంతో పరిగెత్తి, ఒకరి గురించి ఒకరు పట్టించుకోని పరిస్థితి లేదని ఇలాంటి సందర్భంలో దివ్యాంగులను సొంత బిడ్డలు వలె సేవలు చెయ్యడం ఎంతో ప్రశంసనీయమని ఇలాంటి సంస్థకి ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని ఆయన అన్నారు. నా స్నేహితుడు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ గన్నవరం ప్రాంతంలో దివ్యాంగులకే కాకుండా పేదలకు వృద్దులకు, వితంతువులకు, విద్యార్థులకు అండగా ఉండటం గర్వంగా ఉందని అమల్ దాస్ పేర్కొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ నా స్నేహితుడు ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన అమల్ దాస్ పుట్టిన రోజు స్పందన లో జరుపుకోవడం ఎంతోమంది కి ఆదర్శమని ఎంతో మంది కి సహాయాన్ని అందించిన వ్యక్తిని ఆయన అన్నారు. మరింత ఉన్నతమైన స్థానంలోకి వెళ్ళి పేదలకు దివ్యాంగులకు మరిన్ని సేవలు చెయ్యాలని వెంకట్. ఆకాంక్షించారు. అనంతరం వీరబత్తిన అమల్ దాస్ ను ఘనంగా సత్కరించడం జరిగింది. స్పందన బాలలకు పండ్లు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో నారాయణ కాలేజి ఎ.ఓ వేమూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లి దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది

చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో చల్లపల్లి గ్రామం మరో అంబికాపూర్ కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఆకాక్షించారు. చల్లపల్లి లోని డంపింగ్ యార్డ్ ఆవరణలో సోమవారం ఘన, ద్రవ వనరుల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా తొలుత స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, పద్మావతి దంపతులు, చల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావుల ఆధ్వర్యంలో ప్రముఖ పర్యావరణవేత్త, రాష్ట్ర సలహాదారు వేలేరు శ్రీనివాసన్ పర్యవేక్షణలో తయారుచేసిన డ్రై వ్యర్థాల ద్వారా 60 రోజుల్లో కంపోస్టుని తయారు చేసే విధానాన్ని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు ప్రారంభించగా, వ్యర్థాల సేకరణ రిక్షాను కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రారంభించారు. వ్యర్థాల కటింగ్ యంత్రాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, డి పి ఓ నాగేశ్వర నాయక్ ప్రారంభించారు. ఇప్పటివరకు నిర్వహించిన డంపింగ్ యార్డును సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి చేతుల మీదుగా మూసివేశారు. అనంతరం డిపిఓ నాగేశ్వర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నిర్విరామంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ పద్మావతి దంపతులను, చల్లపల్లి పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యదర్శి పేర్ని మాదవేంద్రరావులను అభినందించారు. డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా చల్లపల్లిని



తీర్చేదటానికి పూనుకోవటం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఈ ప్రయత్నం ఫలిస్తే చల్లపల్లి గ్రామం రాష్ట్రానికే ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యర్థాల విభజన ప్రక్రియగ్రామంలోని ప్రతి ఇంటి నుంచి సక్రమంగా జరిగినప్పుడే అది సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆ రకంగా ఆలోచన చేయాలని ప్రజలను కోరారు. అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. పర్యావరణవేత్త వేలూరు శ్రీనివాసన్ పర్యవేక్షణలో చల్లపల్లి పరిశుభ్రత కలిగిన గ్రామంగా రూపొందుతుందన్నారు. ఇప్పటివరకు సభలో సమావేశాలు పెద్దపెద్ద కూడలిలో, బిల్డింగులలో ఏర్పాటు చేసే వారిని కానీ చల్లపల్లిలో స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ పక్కన ఏర్పాటు చేయడమంటే ఇక్కడ పరిసరాలు ఎంత పరిశుభ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని పేర్కొన్నారు.. చల్లపల్లి గ్రామం డంపింగ్ యార్డ్ లేని గ్రామంగా దేశానికే ఆదర్శంగా నిలవాలని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ గంధం చంద్రుడు ఆశ భావం వ్యక్తం చేశారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రజలకు వ్యర్థాల మేనేజ్మెంట్ విషయాలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించడంలో వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఒకటికి రెండు సార్లు చెప్పటం వల్ల క్రమంగా మార్పు సాధ్యమవు తుందని పేర్కొ న్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు ప్రాంతాలు వారీగా ఆయా ప్రాంతాల్లోని ప్రజలను పాల్గొనేలా చేసినప్పుడే స్వచ్ఛ సుందర కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అందరి సహ కారం ఉన్నప్పుడే డంపింగ్ యార్డ్ లేని చల్లపల్లి మిగతా ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. చెత్త, వ్యర్థాలు లేని చల్లపల్లి సుందరంగా రుపొందుతున్నందుకు సంతోషంగా ఉందని స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్, పద్మావతి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహా దారుడు శ్రీనివాసన్ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు స్వచ్ఛందంగా తెల్లవారుజామునే అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమంలో పాల్గొనటం అభినందనీయమ న్నారు. ఇంత పెద్ద సంఖ్యలో స్వచ్ఛ కార్యక్రమానికి కార్యకర్తలు రావడం చల్లపల్లిలోనే చూస్తున్నానని దేశంలో మరెక్కడ ఎంతమంది పాల్గొనడం లేదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, ఎం పి పి కోటా విజయ రాధిక, ఇతర అధికారులు, స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ గూటికి వైసీపీ నేత ఏలూరి రామచంద్రారెడ్డి




విజయవాడ మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామికవేత్త ఏలూరి రామచంద్రారెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దేశం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు ఆయన చెప్పారు. బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ కండువా కప్పి, రామచంద్రారెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి లాంటి నాయకుడు పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నట్టు పురంధేశ్వరి చెప్పారు. పార్టీలో కష్టించి పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గౌరవం ఉంటుందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు వచ్చే 50 ఏళ్లలో దేశాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకెళ్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సీనియర్ రాజకీయనేతగా అయిన ఏలూరి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతర కాలంలో వైసీపీలో చేరారు. ఫార్మాసూటికల్స్ రంగంలో కీలకంగా ఉన్న రామచంద్రారెడ్డి గత కొంత కాలంగా వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల పట్ల, ప్రకాశం జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పట్ల కలతగా ఉన్నారు.

# రూరల్ ఎస్ఐగా కోటేశ్వరరావు



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్:రూరల్ ఎస్ఐగా కోటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి ఎస్ఐగా పనిచేస్తున్న కోటేశ్వరరావు ఎన్నికల బదిలీలలో భాగంగా తెనాలి రూరల్ కి బదలీ అయ్యారు.అనంతరం శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ని,డిఎస్పీ జనార్ధనరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణకై కృషి చేస్తానని సూచించారు. ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉకేక్షించేది లేదన్నారు.

# కారు ఢీకొని మహిళ మృతి



గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ గ్రామీణ మండలం లింగవరం శివారులో జీపీకే రహదారిపై సోమవారం రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మేకలు మేపుకుంటున్న నల్లూరి బసవమ్మ (52) అక్కడికక్కడే మృతి చెందింది. తమిరిశ వైపునుంచి వేగంగా దూసుకొచ్చిన ఏపీ 16, డీజే 4559 నెంబరు కారు ఢీ కొనడంతో మహిళ సంఘటన స్థలంలోనే మృతి చెందింది. రోడ్డు విశాలంగా ఉండటం, ఇటీవలే రహదారిని అభివృద్ధి చేయడంతో మితిమీరిన వేగంతో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. వేగమే బలితీసుకుందని మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులు, బందువులు మృతదేహంపై పడి విలపిస్తున్నారు. వాహనాన్ని డ్రైవ్ చేసింది ఓ డెంటల్ డాక్టర్ అయిన మహిళ అని, ప్రమాదం విషయం తెలిసి సెటిల్మెంట్ చేసేందుకు పెద్దలు రంగంలోకి దిగినట్టు ప్రచారం జరుగుతుంది. ప్రమాదం జరిగిన గంటకు గాని సంఘటన స్థలానికి పోలీసులు చేరలేదని చెబుతున్నారు. మహిళ స్థానంలో వేరే వ్యక్తిని డ్రైవర్ గా చూపేందుకు ప్రయత్నాయాలు చేస్తున్నట్టు ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెన్ ఆఫ్ ప్లాటినమ్ తాజా కలెక్షన్



విజయవాడ, మేజర్ న్యూస్ : మెన్ ఆఫ్ ప్లాటినం నుండి వచ్చిన తాజా కలెక్షన్, పురుషుల ఆభరణాలలో ప్రపంచ పోకడల నుండి ప్రేరణ పొందిన నెక్‌వేర్, రిస్ట్‌వేర్, ఉంగరాల్లో వివిధ రకాల ఆభరణాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినం నుండి ఈ ఆభరణాలు రూపొందించబడినవి. ప్రతి డిజైన్‌ను వివిధ రకాల దుస్తులతో జత చేయవచ్చు. రంగుల రత్నాలతో ఉంగరాలతో పాటు, మెన్ ఆఫ్ ప్లాటినం యొక్క తాజా శ్రేణి ప్రత్యేకమైన డిజైన్ ట్రెండ్‌లను కలిగి ఉన్న ఇతర ఆభరణాలను కూడా అందిస్తుంది. అవి ప్లాటినమ్‌ను రోజ్ గోల్డ్ స్వరాలతో మిళితం చేసే రెండు టోన్‌ల బ్రాస్‌లెట్‌లు వంటివి అందిస్తుంది. ఈ ఆభరణాలు అప్రయత్నంగా పగలు నుండి రాత్రికి మారుస్తూ, స్టైలింగ్‌కి సరికొత్త కోణాన్ని జోడిస్తాయి.

## ఒక లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎస్ఫ్లీ ఇండియా క్రెడిట్

విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్, తమ 6వ పశు వికాస్ డేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లోని 460 పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో, ఒక లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడి పరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తూ, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను, సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది.

## అపర్ణ ఫార్మాస్యూటికల్స్ తయారీ యూనిట్ కు యుఎస్ఎఫ్డీఏ క్లియరెన్స్

విజయవాడ, మేజర్ న్యూస్ : యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియెంట్స్, అడ్వాన్స్‌డ్ డ్రగ్ ఇంటర్మీడియేట్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న అపర్ణ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం వద్ద నున్న తమ తయారీ కేంద్రం యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి వీఏఐ క్లాసిఫికేషన్ అందుకున్నట్లు వెల్లడించింది. ఈ కేంద్రాన్ని యుఎస్ఎఫ్డీఏ గతేడాది సెప్టెంబర్ లో ఆడిట్ చేసింది. నాణ్యత, ప్రపంచ నియంత్రణ అవసరాలకు అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహించటంలో అపర్ణ యొక్క తిరుగులేని నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతుందని అపర్ణ ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నేటి నుండి మోపిదేవి సుబ్రహ్మణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



మేజర్ న్యూస్ : చల్లపల్లి. మోపిదేవి మండల కేంద్రమైన మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభంకానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 17 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించుట, శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని చేయు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీ బుధవారం శేష వాహనముపై స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదే రోజు రాత్రి ఎదురుకోలు ఉత్సవం, దివ్య కళ్యాణ మహోత్సవాల అనంతరం నంది వాహనంపై గ్రామంలో ఊరేగిస్తారని తెలిపారు. 15వ తేదీ గురువారం రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరుగుతుందన్నారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం వసంతోత్సవం, అవభృత స్నానోత్సవం, శ్రీ సుబ్రహ్మణ్య మాల దీక్ష విరమణ, పూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం వేద విద్వత్ సభ, పండిత సత్కారము, రాత్రి శమీ వృక్ష పూజ, మయూర వాహనంపై శ్రీ స్వామి, అమ్మవార్లను గ్రామోత్సవం జరుగుతుందని వెల్లడించారు. చివరి రోజు అయిన 17వ తేదీ శనివారం సుబ్రహ్మణ్య హవనము, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ స్వామివారి పుష్పశయ్యాలంకృత పర్యంక సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు హాజరవుతారని తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆలయంలో జరుగు నిత్య ఆర్జిత సేవలు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. కావున భక్తులు శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లను దర్శించుకుని కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా చక్రధరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన శత జయంతి వేడుకలు.వైభవంగా కళ్యాణం



విజయవాడ, మేజర్ న్యూస్ : శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. భద్రాచలం శివాలయంలో శత జయంతి ఉత్సవాలను మూడు రోజుల పాటు కాపా వంశీయులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ గణపతి పూజ ,గౌపూజ,అఖండ స్థాపన,రుద్రపాశుపత హోమం,పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ప్రతిఒక్కరు చల్లగా ఉండాలని, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు కాపా వంశీయులు మాట్లాడుతూ 100సంవత్సరముల క్రితం భద్రాద్రి శ్రీ రామచంద్రుల వారు నడయాడిన ప్రదేశంలో ప్రతిష్ట చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా అత్యంత మహిమాన్వత క్షేత్రంగా ప్రసిద్దిగాంచింద న్నారు.. తమ పూర్వీకులు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం, మఠం వలన మేమం ఎంతో మంది భక్తులకు భోజన సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిచడం ఆనందంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా పలువురు అద్యాత్మిక పండితులు మాట్లాడుతూ కాపా వంశీయుల చేస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలిపారు . అనంతరం, ట్రస్ట్ చైర్మన్ కాపా రామసీతమ్మ, కాపా కృష్ణప్రసాద్,కాపా రవీంద్రనాథ్,కాపా భాను ప్రసాద్ లు స్వామి వారి చెంత సేవ చేయడం తమకు పూర్వీకులు అందించి అదృష్టమని వివరించారు అలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని,ప్రస్తుతం ఎటువంటి లోటు లేకుండా అలయాన్ని అభివృద్ధి చేశామన్నారు చివరి రోజు నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్ మోహనరావు,ఎంఎల్సీ అరుణ్ కుమార్ ,మాజీ ఎంఎల్ ఏ తంగిరాల సౌమ్య ,తదితర అద్యాత్మిక వేత్తలు,ప్రముఖులు,రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ..కుటుంబంలోని ప్రతిఒక్క సభ్యులు,భక్తుల సహాయ సహకారాలతోనే ఉత్సవాలు ఘనంగా జరిగాయని తెలిపారు.ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు

# చేనేత భవన్ ప్రారంభోత్సవం - విజయసాయిరెడ్డి






మంగళగిరి, మేజర్ న్యూస్: కుల గణన ప్రాతిపదికగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడమే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని అందుకే కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారని రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి అన్నారు. మంగళగిరి నగరంలోని పాత బస్టాండ్ సెంటర్లో ఐదు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో ప్రగడ కోటయ్య వైఎస్ఆర్ చేనేత బజార్ పేరిట నిర్మించిన భవనాన్ని సోమవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ అధ్యక్షత వహించారు. విజయసాయి రెడ్డి మాట్లాడ ుతూ, 1956 నుంచి 1972 వరకు బీసీలకు ఎక్కడా ప్రాధాన్యత లేదని అన్నారు. 1972లో కొంతవరకు బీసీలకు ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీసీ, ఎస్సీలను పోటీకి పెట్టి గెలిపించాలని తెలిపారు. ఉదాహరణకు మల్యాల్లిరిలో సర్వే సత్యనారాయణ అనే ఎస్సీ అభ్యర్థిని పెట్టి గెలిపించుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో రాజశేఖర్ రెడ్డి కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు, అనంతపురం, రాజమండ్రిలలో బీసీలను నిలబెట్టి గెలిపించుకున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో కుల గణన కార్యక్రమం నిర్వహించడానికి వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యం అని చెప్పారు. కుల గణన ద్వారా సామాజికంగా ఆర్థికంగా సాయం అందించే అవకాశం ఉంటుందని దీనివలన పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఓసీలకు తగినట్లుగా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకు రావాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే గంజి చిరంజీవి, కాండ్రు కమల, మురుగుడు హనుమంతరావుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. మేమంతా మీ వెంటే ఉంటామని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు తమకు 35 కోట్ల రూపాయలు బకాయిలు రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారని తక్షణమే స్పందించిన ఆయన బకాయిల మంజూరుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిరంజీవి కి వినతిపత్రం ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లెళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి, జూపూడి ప్రభాకరరావు, బాలసాని కిరణ్ కుమార్ , చిల్లపల్లి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# 620 మందికి కళ్లజోళ్లు పంపిణీ



చల్లపల్లి మేజర్ న్యూస్ : సేవాదృక్పథంతో నిరుపేదలకు సేవలందిస్తున్న మాదివాడ వెంకట కృష్ణ (క్రిష్టియన్) సేవలు అభినందనీయమని జనసేన రాష్ట్ర కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్లు తెలిపారు. అక్షయ డెవలపర్స్ అధినేత, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మాదివాడ క్రిష్టియన్ ఆధ్వర్యంలో 620 మందికి కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగింది. ఇటీవల ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించి పేదలకు వైద్యసేవలు అందించగా, నాటి శిబిరంలో నేత్ర పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనం సేవలో జనసేన కార్యక్రమాన్ని చేపట్టి విస్తృతరీతిలో సేవలందిస్తున్న క్రిష్టియన్ను అభినందించారు. గత కొన్నేళ్లుగా క్రిష్టియన్ పేదలకు ఎంతగానో సేవలందిస్తున్నారని తెలిపారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన నేతలు నెరుసు కృష్ణాంజనేయులు, ఉస్మాన్ షరీఫ్, చోడగం విమల్ కృష్ణ, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, అడపా రాంబాబు, సూదాని నందగోపాల్, పసుపులేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.